**Andhra Paper Limited**

# బాలలు మరియు బలవంతపు కార్మికులపై విధానం

ఆంధ్రా పేపర్ లిమిటెడ్ (APL) లో బాల కార్మికులు మరియు బలవంతపు చాకిరి వంటి కార్మిక పద్ధతుల తొలగింపుకు మద్దతుగా ఆచరణాత్మకమైన, అర్థవంతమైన మరియు సాంస్కృతిక పరంగా తగిన విధానాలను పాటించుటకు APL లో మేము పూర్తిగా కట్టుబడి ఉన్నాము.

## విధానము:

- ఆంధ్రా పేపర్ లిమిటెడ్ పద్దెనిమిది సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తిని సంస్థ కార్యకలాపాలలో నియమించదు మరియు "బాల మరియు కౌమార కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం, 1986 మరియు బాండెడ్ లేబర్ సిస్టమ్ (అబాలిషన్) (వెట్టి చాకిరి (నిర్మూలన)) యాక్ట్, 1976 లో నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా కట్టుబడి ఉంది.

- ఆంధ్రా పేపర్ లిమిటెడ్ దాని అన్ని అనుబంధ సంస్థలలో బలవంతంగా లేదా నిర్బంధ కార్మికులను ఉపయోగించడాన్ని నిషేధించింది.

- ఏ ఉద్యోగి అయినా అతని/ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా గాని, బలవంతంగా గాని పని చేయించినా లేదా శారీరక దండన లేదా పనికి సంబంధించిన ఏ రకమైన బలవంతానికి లోబడి ఉండకూడదు.

## ఆచరణ:

ఈ విధానం కంపెనీ అంతటా అందుబాటులో ఉంచబడుతుంది మరియు ఉద్యోగుల నియామక సమయంలో, పాలసీ మాన్యువల్ ద్వారా మరియు ఇంట్రానెట్ పోర్టల్ ద్వారా అర్థం చేసుకోగలిగే విధంగా ఉద్యోగులందరికీ స్పష్టంగా తెలియజేయబడుతుంది. ప్రతి అనుబంధ సంస్థలలో పనిచేసే కార్మిక సంఘాల ద్వారా ఈ హక్కుల గురించి కార్మికులకు తెలియజేయబడుతుంది.

బాల కార్మికులను ఫ్యాక్టరీలోకి అనుమతించకుండా మరియు ఈ విధానము అమలు సంస్థ యొక్క మానవ వనరుల విభాగము మరియు సెక్యూరిటీ విభాగము బాధ్యత వహిస్తుంది.

సంస్థ యొక్క అన్ని అనుబంధ సంస్థలలో ఉద్యోగ ఒప్పందాలు మరియు ఇతర రికార్డులు, ఉద్యోగుల వయస్సుతో సహా అన్ని సంబంధిత వివరాలను నమోదు చేయడం మరియు ఏదైనా అధీకృత సిబ్బంది లేదా సంబంధిత చట్టబద్ధమైన సంస్థలకు అవసరార్థం ఈ సమాచారాన్ని అందుబాటులో ఉంచబడుతుంది.

MUKESH JAIN
OCCUPIER & DIRECTOR COMMERCIAL

Date: 25/06/2022

*//English version is authenticated//*